# వ్యవసాయ శాఖ, తూర్పు గోదావరి జిల్లా

## ప్రధాన మంత్రి కిసాన్ మాన్-ధన్ యోజన (పి.యమ్-కె.యమ్.వై.)

దేశంలో గల భూమి కలిగియున్న చిన్న సన్నకారు రైతులకు 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల వారు, వారి వయస్సును బట్టి, నిర్దేశించిన ప్రీమియం వాటా చెల్లించిన వారికి 60 సంవత్సరముల వయస్సు దాటిన తరువాత వృద్ధాప్యంలో సామాజిక భద్రత కొరకు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ. 3000/- చొప్పున ఫించను చెల్లించదానికి ఈ పథకం ప్రవేశపెట్టియున్నారు.

1. కేంద్ర ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులు కొరకు ఆగష్టు 9, 2019 నుండి ఈ పథకం ఆమోదించబడింది.
2. 18 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగియున్న చిన్న సన్నకారు స్త్రీ, పురుష రైతులు అందరు సామాజిక భద్రత ఫించను పొందుట కొరకు అర్హులైన వారు, రైతు ప్రీమియం వాటా 60 సంవత్సరముల వయస్సు వరకు చెల్లిస్తే, తదుపరి సంబంధిత రైతులకు లేదా వారు నమోదు చేయించుకొన్న నామినీకి నెలకు రూ.3000/- (మూడు వేలు) చొప్పున ఫించన్ ఇవ్వడం జరుగుతుంది.
3. కౌలు రైతులకు ఈ పథకం వర్తించదు. 5 ఎకరాల వరకు భూమి కలిగియున్న చిన్న, సన్నకారు రైతులు ఈ ఫించన్ పథకం పొందుటకు అర్హులు. ఇప్పటికే ఇతర కేంద్ర సామాజిక భద్రతా ఫించన్లు పొందుచున్నవారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఫించనుదార్లు, పెద్ద రైతులు, రాజ్యాంగపరమైన పదువులు నిర్వర్తించిన వారు మరియు నిర్వర్తించుచున్న వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ పదవులు నిర్వర్తించిన వారు మరియు నిర్వర్తించుచున్న వారికి ఈ పథకంనకు అర్హులు కాదు.
4. ఈ పథకం ద్వారా ఫించన్ పొందుటకు ఆగష్టు 9, 2019 నుండి జిల్లాల్లో గల అన్ని మీసేవా కేంద్రాలలో ఎటువంటి సర్వీసు రుసుము చెల్లించకుండా మీ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకము మరియు బ్యాంక్ ఖాతా పుస్తకము యొక్క నకళ్ళు సమర్పించి నమోదు చేసుకొనవచ్చును.
5. ఈ పథకం అమలు పరుచుటకు ఐ.డి.బి.ఐ. బ్యాంక్ ముఖ్య బ్యాంకుగా వ్యవహరిస్తుంది. ఈ పథకంలో జీవిత భీమా సంస్థ వారి భీమా ఫండ్ నుండి ఫించన్లు ఇవ్వబడును.
6. రైతు చెల్లించవలసిన వాటాను సంవత్సరంలో మూడు నెలలకు ఒక్క సారి చొప్పున లేదా నాలుగు నెలలకు ఒక్కసారి చొప్పున లేదా సంవత్సరానికి రెండు సార్లు సులభ పద్ధతిలో చెల్లించుకొనవచ్చును.
7. లబ్ధిదారుడు వాటా చెల్లింపు కాలపరిమితి పూర్తికాకముందే మరణిస్తే, ఆ లబ్ధిదారుడు ప్రతిపాధించిన నామినీ ఇతర ఫించను పథకంలో లబ్ధిదారులు కానట్లైయితే మిగితా సంవత్సరాలకు రైతువారీ వాటా చెల్లించి పూర్తి ఫించను పొందవచ్చును.
8. లబ్ధిదారుడు మొత్తం కాలపరిమితి వరకు వాటా చెల్లించి మరణిస్తే, లబ్ధిదారుడు ప్రతిపాధించిన నామినీ ఇతర ఫించను పథకంలో లబ్ధిదారులైతే 50 శాతం కుటుంబ ఫించనుగా పొందవచ్చును. అదే ప్రతిపాదించిన నామినీ ఇతర ఫించను పథకంలో లబ్ధిదారులు కాని యెడల పూర్తి కుటుంబ ఫించను పొందుటకు అర్హులు.

9. అర్హత కలిగిన రైతులు, వారి వారి వయస్సును బట్టి 50 శాతం ప్రీమియం వాటా చెల్లిస్తే మిగిలిన 50 శాతం వాటా కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. వయస్సు వారీగా, రైతువారీ వాటా మరియు కేంద్ర ప్రభుత్వ వాటా ఈ క్రింది పట్టికలో పొందుపరచడమైనది.

| పథకంలో చేరినప్పటి వయసు (సంవత్సరాలు) | వృద్ధాప్య వయసు (సంవత్సరాలు) | రైతు వాటా (రూ.) | కేంద్ర ప్రభుత్వ వాటా (రూ.) | మొత్తం ప్రీమియం (రూ.) |
|---|---|---|---|---|
| 18 | 60 | 55 | 55 | 110 |
| 19 | 60 | 58 | 58 | 116 |
| 20 | 60 | 61 | 61 | 122 |
| 21 | 60 | 64 | 64 | 128 |
| 22 | 60 | 68 | 68 | 136 |
| 23 | 60 | 72 | 72 | 144 |
| 24 | 60 | 76 | 76 | 152 |
| 25 | 60 | 80 | 80 | 160 |
| 26 | 60 | 85 | 85 | 170 |
| 27 | 60 | 90 | 90 | 180 |
| 28 | 60 | 95 | 95 | 190 |
| 29 | 60 | 100 | 100 | 200 |
| 30 | 60 | 105 | 105 | 210 |
| 31 | 60 | 110 | 110 | 220 |
| 32 | 60 | 120 | 120 | 240 |
| 33 | 60 | 130 | 130 | 260 |
| 34 | 60 | 140 | 140 | 280 |
| 35 | 60 | 150 | 150 | 300 |
| 36 | 60 | 160 | 160 | 320 |
| 37 | 60 | 170 | 170 | 340 |
| 38 | 60 | 180 | 180 | 360 |
| 39 | 60 | 190 | 190 | 380 |
| 40 | 60 | 200 | 200 | 400 |

10. లబ్ధిదారుని సంబంధిత వివరములు మీసేవా లో ఆన్-లైన్‌లో పొందపరచిన పిమ్మట లబ్ధిదారునికి ప్రత్యేకమైన అకౌంట్ నెంబరుతో కూడిన ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన ఫించను కార్డును తయారు చేసి, కార్డ్ ముద్రించి, కాపీ సంబంధిత లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుంది.

11. ప్రధాన మంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన అకౌంట్ పూర్తి అయిన పిమ్మట సంబంధిత లబ్ధిదారుడు మొదటి వాటా వాయిదా చెల్లించవలసి ఉంటుంది.

12. ఈ విధంగా సి.యస్.సి.-యస్.పి.యు. లో పొందుపరచిన వివరములు ఆ సర్వర్ నుండి జీవిత భీమా సంస్థ యొక్క సర్వర్‌కు అప్లోడ్ చేయబడుతుంది. అప్పటి నుండి మీరు ఈ పథక లబ్ధిదారునిగా గుర్తించడం జరుగుతుంది.

కనుక అర్హత కలిగిన రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకొనవలసినదిగా కోరుచున్నాము. ఇంకా ఏమైనా అనుమానాలు నివృత్తి చేసుకొనుట కొరకు మండల వ్యవసాయాధికారి లేదా వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

**సంయుక్త వ్యవసాయ సంచాలకులు,**
**తూర్పు గోదావరి**

**జిల్లా కలెక్టరు,**
**తూర్పు గోదావరి**